# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

## తిరుపతి

**నుండి,**
దిచీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ బి. తులసీదాస్
సి-406, అమరావతి ఐకాన్
తాడేపల్లి - 522 501
గుంటూరు జిల్లా

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. 47 /డి.నెం.85 / 24, తేది. 19 -01-2024

ఆర్యా,

**విషయము :** 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ బి. తులసీదాస్, గుంటూరు జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక :** శ్రీ బి. తులసీదాస్, గుంటూరు జిల్లా వారి లేఖ తేది. 08-01-2024

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ బి. తులసీదాస్, గుంటూరు జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

గౌరవ కమీషన్ వారు 2023 డిసెంబర్ 10 తేదీన జారీ చేసిన బహిరంగ ప్రకటన మేరకు ఈ క్రింది విధంగా నివేధంచుతున్నాము. వాటిని పరిశీలించి తగు నిర్ణయం చేయాలని కేరుతున్నాము.

1) గౌరవ కమీషన్ వారు 2024-25 సంవత్సరానికి సంబంధించిన వార్షికాదాయ అవసర నివేదిక (ఎఆర్ఆర్)లపైన, ఐదవ కంట్రోల్ పీరియడ్‌కు సంబంధించిన మల్టీ ఇయర్ టారిఫ్ (ఎంవైటి) పైన ఒకేసారి పబ్లిక్ హియరింగ్ నిర్వస్తున్నారు. తొలత ఎంవైటి ని నిర్ధారించి, ఆ ప్రాతిపదికన ఎఆర్ఆర్ చేట్టడం ధర్మంగా ఉండేది. ఇప్పుడైనా ఈ రెండు అంశాలపై విడివిడిగా పబ్లిక్ హియరింగ్ నిర్వహించే విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాము. అలాగే హియరింగ్‌లను మూడు డిస్కాముల పరిధిలో ప్రత్యక్షంగా నిర్వహించాలని కోరుతున్నాము.

జ) గౌరవ కమీషన్ పరిధిలోని అంశము.

2) మూడు డిస్కాముల వారు 2024-25 సంవత్సరానికి అదాయ లోటు రూ॥ 13.887.28 కోట్లుగా పేర్కొన్నారు. గతంలో వున్న టారిఫ్‌నే కొనసాగిస్తాం (సోలార్ ప్యానెల్ తయారీదార్లకు భారీ రాయితీ, రైల్వేలకు టారిఫ్ పెంపు వంటివి మినహా) అన్నారు. అయితే ఈ భారీ లోటు పూడ్చడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ధిష్టంగా ఏం చేస్తుందో చెప్పకుండా జీవో 161 ప్రకారం లోటు భర్తీ ఉంటుందన్నారు. అయితే, డిస్కాములు ప్రస్తుతం ట్రూఅప్ చార్జీలతోపాటు ఎలాంటి ప్రతిపాదన, పబ్లిక్ హియరింగ్ నిర్వహించకుండానే ఎఫ్‌పిపిసిఎ ఛార్జీల పేరిట యూనిట్‌కు నెలకు 40 పైసలు చొప్పున వినియోగదార్ల నుండి వసూలు చేస్తున్నారు. రానున్న ఏడాదిలోనూ అలా చేస్తారా లేదా అన్నది స్పష్టత లేదు. అట్టి వసూళ్లకు అనుమతించరాదని, ట్రూఅప్ చార్జీల విధానాన్ని రద్దు చేయాలని కోరుతున్నాము.

జ) రెగ్యులేషన్ సంఖ్య 2/23 ప్రకారము ఆమోదిత విద్యుత్ కొనుగోలు ఖర్చు మరియు వాస్తవ విద్యుత్ కొనుగోలు ఖర్చునకు మధ్య వ్యత్యాసమును 40 పైసలు వరకు విధించవచ్చును. అంతకన్నా ఎక్కువగా ఉన్న వ్యత్యాసమును సంవత్సరము గడచిన 3 నెలల లోపున కమీషన్ ఎదుట దాఖలు చేసి కమీషన్ ఉత్తర్వుల ప్రకారము విధించవచ్చును. ఈ ఎఫ్‌పిపిసిఎ చార్జీలు సంవత్సరానంతర కమీషన్ నిర్ణయమునకు లోబడి ఉండును.

3) మూడు డిస్కాములకు 2024-25 సంవత్సరానికి 83,117.65 మియూ అవసరం కాగా 88,507.20 మియూ అందుబాటులో వున్నందున 5,389.55 మియూ మిగులు తేలుతుందని పేర్కొన్నాయి. అయితే, ఈ మిగులు విద్యుత్ అమ్మకం గురించి ఏమీ చెప్పలేదు కానీ 421.09 మియూ విద్యుత్ స్వల్పకాలిక కొనుగోలు చేయాలన్నారు. మిగులు తేలిన విద్యుత్‌కు ఫిక్సెడ్ చార్జీల పేరిట పెద్ద మొత్తాన్ని ముట్టజెప్పడం, మరోవైపు స్వల్పకాలిక కొనుగోళ్లలో అధిక ధర చెల్లించడం జరుగుతోంది. (2023-24 సంవత్సరంలో డిస్కాములు యూనిట్ ఎనిమిది రూపాయల కన్నా ఎక్కువ పెట్టి కొన్నట్టు అంచనా) కాబట్టి వినియోగదార్లపై భారం పడని రీతిలో మిగులు విద్యుత్ అమ్మకం, స్వల్పకాలిక కొనుగోళ్ల డిస్కాములకు పరిమితులను, ఈ వ్యవహారాల్లో పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలని కోరుతున్నాము.

జ) అన్ని ఒప్పంద మూలముల నుంచి లభ్యత అయిపోయిన తరువాత, గ్రిడ్ డిమాండ్ తీర్చుట లోని లోటును అధిగమించుటకు డిస్కంలు గౌరవ కమీషన్ వారు జారీ చేసిన రెగ్యులేషన్ సంఖ్య 1/2022 ప్రకారము స్వల్పకాలిక కొనుగోళు చేయుచున్నవి. తదనుగుణంగా ఎపి డిస్కంలు ఆ॥సం॥ 2024-25నకు సల్పకాలిక కొనుగోలు ఆవశ్యకతను 421.09 ఎమ్.యు.లుగా అంచనా వేసినవి.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుదుత్పాదనలో మిగులు ఉన్నప్పటికీ అది గ్రిడ్ డిమాండ్ తీర్చుటకు 24 గం॥లు స్థిరంగా ఉండుట లేదు. ఎందుకంటే రాష్ట్రములో ఎక్కువ పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యము ఉండుటవలన. ఈ పునరుత్పాదక

మూలముల విద్యుదుత్పత్తి రోజు, సీజన్ మరియు ఒకే రోజులోని టైమ్ బ్లాకుల వారీగా మారుతుంది.

గ్రిడ్‌ను రియల్‌టైమ్‌లో నిర్వహించినపుడు లభ్యతను డిమాండుతో ప్రతీ సెకనుకు జతపరచి లోడు - ఉత్పత్తి సంతులనాన్ని సాధించవలసి వుంటుంది. ఈ ప్రక్రియలో కొన్ని సార్లు ఉత్పత్తి సామర్థ్యము ఉన్నప్పటికీ వ్యవస్థ అవరోదాల కారణంగా బ్యాక్ డౌన్ చేయవలసి వుండును.

ఎ) పునరుత్పాదక విద్యుత్తు తప్పక నడువవలసిరావడం మరియు ఎక్కువగా ఉండుట వలన దాని కోసం సంప్రదాయ విద్యుత్తును బ్యాక్ డౌన్ చేయవలసి వుండును.

బి) తక్కువ మార్కెట్ ధరలు

సి) ఋతుపవన కాలములో తక్కువ డిమాండ్ పరిస్థితులలో తాప విద్యుత్ ప్లాంట్లు రిజర్వ్ షట్‌డౌన్ చేయవలసి వచ్చుట.

డి) ఒకే రోజులో వాతావరణ పరిస్థితుల వలన లోడు తగ్గుట.

సర్‌ప్లస్‌ను డే-అహెడ్, పుష్ పోర్టల్ మరియు రియల్ టైమ్ మార్కెట్‌లో విక్రయించుటకు ప్రయత్నములు చేయుచున్నవి. అట్లు విక్రయించినపుడు బ్యాక్‌డౌన్ వలన తలెత్తు ప్రభావములు మరియు రియల్ టైమ్ మార్కెట్ ధరలలో అమ్ముట వలన వచ్చు ఆధాయమును డిస్కంలు పరిగణనలోకి తీసుకొనుచున్నవి.

డిస్కంలు ఒప్పంద మూలముల నుంచి లభ్యత లోటు ప్రభావమను తగ్గించుటకు అదనపు డిమాండును తీర్చుటకు మరియు విద్యుత్ మంత్రిత్వ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యొక్క 24 X 7 విద్యుత్ విధానము ప్రకారము మార్కెట్ కొనుగోలు చేయుచున్నవి. ఎక్కువ సార్లు పీక్ డిమాండు సమయంలో ఎపి గ్రిడ్‌లో డిమాండు సరఫరా అంతరము వలన ఎక్ఛ్సేంజీలలో విద్యుత్‌ను కొనుగోలు చేయుచున్నవి. పీక్ లోడు కాలములో మార్కెట్ ధరలు అధికముగా వుండును. అందువలన స్వల్పకాలిక కొనుగోలు ఖర్చు కమీషన్ నిర్దారిత పరిమితి కన్నా ఎక్కువగా ఉండును. ఎపి డిస్కంలు సరాసరి కొనుగోలు ధర కమీషన్ నిర్ధారిత పరిమితిలో ఉండులాగున ప్రయత్నము చేయుచున్నవి.

4) రాష్ట్ర ప్రభుత్వం మూడు డిస్కాములకు సబ్సిడీగా చెల్లించవలసినది రూ।। 22,234.60 కోట్లు బకాయిగా ఉందని పేర్కొన్నాయి. ఇంత భారీమొత్తాన్ని ప్రభుత్వం బకాయి పెట్టడంతో డిస్కాములు అధిక వడ్డీలకు రుణాలు తీసుకోవలసివస్తోంది. అభారం వినియోగదార్లపైనే పడుతుంది కనుక ప్రభుత్వం సకాలంలో బకాయి చెల్లించేలా గౌరవ కమీషన్‌వారు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

5) యాభై వేల రూపాయలకన్నా ఎక్కువ మొత్తాలు బాకీపడ్డ వినియోగదార్లు 2023 సెప్టెంబర్ నాటికి ఎస్‌పిడిసిఎల్ కు రూ।। 3237.32 కోట్లు, ఇపిడిసిఎల్‌కు రూ।। 1295.51 కోట్లు చెల్లించవలసివుంది. అయితే ఈ బకాయిలు వసూళ్లకు డిస్కాములు చేస్తున్న కృషి, అలాగే అందుకు వారికి ఎదురవుతున్న ఇబ్బందులు పేర్కొంటే బాగుండేది. యాభై వేల రూపాయల

కన్నా ఎక్కువ మొత్తం బాకీల వసూలుకు నిర్ధిష్టకాల పరిమితితోసహా ఒక విధానాన్ని రూపొందించి అమలు చేయాలని కోరుతున్నాము.

జ) యాభైవేలు రూపాయల కన్నా ఎక్కువ మొత్తాల భాకీల వసూలులో ఎదురవుతున్న ఇబ్బందులు ప్రధానంగా కోర్టు కేసులు. మిగిలినవి బిల్ స్టాప్ మరియు డిస్కనెక్షన్‌లో ఉన్నవి. ఆర్ ఆర్ చట్టము క్రింద నోటీసులు జారీ మరియు ఇతర సర్వీసుల గుర్తింపు తదితర ప్రయత్నాల ద్వారా ప్రయివేటు వినియోగదారుల బకాయిలను వసూలు చేయుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి.

లోకల్ బాడీలు మరయు ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ల అధిపతులతో వ్యక్తిగతముగానూ మరియు ఉత్తరాల ద్వారానూ ప్రతి నెలా ఎపిఎస్‌పిడిసిఎల్ సంప్రదించుచున్నది.

6) రాష్ట్రంలో స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. వ్యవసాయ పంప్‌సెట్లకు వాటిని ఏర్పాటు చేయడానికి సర్కారు ఖజానా నుండి వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూప్, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ఇంకా ఇతర ప్రైవేటు కంపెనీలకు కట్టబెడుతున్నారని మీడియా కోడై కూస్తోంది. అదే విధంగా ప్రస్తుతం పని చేస్తున్న మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లను ఇతర కనెక్షన్లకూ సదరు వినియోగదారుల అనుమతి లేకుండా ఏర్పాటు చేయడం విద్యుత్ చట్టం సెక్షన్ 47(5) ప్రకారం చెల్లదు. గడచిన ఏడాది పబ్లిక్ హియరింగ్ సందర్భంగా నాతోపాటు (టారిఫ్ అర్డర్ పేరా 271) ఇంకొందరు అభ్యంతరదార్లు తమకు ఈ విషయమై విన్నవించియున్నాము. అ మేరకు గౌరవ కమీషన్‌వారు స్పందించి ఒపి 81 తేదీ 27-12-2023లో స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్లు ఏర్పాటును ప్రస్తుతం తిరస్కరించి, కమీషన్ వద్దకు తిరిగి సాధారణ పద్దతిలో రావాలంటూ ఉత్తర్వులిచ్చినందులకు ధన్యవాదములు. ప్రజా ధనం వృధా కాకుండా నివారించేందుకు ఇప్పుడు అవసరం లేని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తిర్కరించాలని కోరుతున్నాము.

జ) వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల ఏర్పాటు కోసం ఎపి ఇ ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ ద్వారా బిడ్‌లను ఆహ్వానించి ఖరారు చేయడమైనది. గౌరవ కమీషన్ వారు స్మార్ట్‌మీటర్ల దశలవారీ ఏర్పాటునకు పెట్టుబడి ఆమోదము తెలియజేయడమైనది. బిల్లింగు, డిస్కనెక్షన్ తదితర విధివిధానాలను గురించి అన్ని డిస్కంల తరపున ఎపిఇపిడిసిఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను చట్టములోని సెక్షన్ 86 (1) (ఎఫ్) లోని కమీషన్ యొక్క వివాద పరిష్కార పరిధి కాకుండా కమీషన్ యొక్క నియంత్రణ పరిధిలో ఆమోదమును కోరుటకు అర్హమైనదిగా తెలియచేస్తూ తిరస్కరించడమైనది.

7) పైన పేర్కొన్న అంశాలతోపాటు ఇంకొన్ని విషయాలపై కొద్ది రోజుల తరువాత మేము సమర్పించే సూచనలు / అభ్యంతరాలను గౌరవ కమీషన్‌వారు పరిగణనలోకి తీసుకోవాలని, పబ్లిక్ హియరింగ్‌లో విజయవాడ ఎస్‌ఇ క్యాలయం నుండి పాల్గొనుటకు నన్ను అనుమతించాలని మనవి చేస్తున్నాను. వీలుంటే జనవరి 30వ తేదీన ఉదయం పాల్గొనే అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

జ) ఇది గౌరవ కమీషన్ పరిధిలోని అంశము. గౌరవ కమీషన్ వారు ఆ॥సం॥ 2024-25నకు విద్యుచ్ఛక్తి ధరలపై బహిరంగ విచారణకు ముందుగా మీ అభ్యర్ధనను పరిశీలించి మీరు హాజరు కావలసిన తేది మరియు డివిజన్ ఆఫీస్ వివరములను ఎపిఇఆర్‌సి వెబ్‌సైట్ నందు పొందుపరుస్తారు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

**దీని నకలు క్రిందివారికి పంపడమైనది :**

**1.** దె సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), **11-4-660, 4** వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు